మార్కెట్ ఏరియాలో కలెక్టర్ తనిఖీ

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

పాల్వంచ, మే 7: పాల్వంచ పట్టణంలోని మార్కెట్, శాస్త్రీరోడ్‌లో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మంగళవారం తనిఖీ చేశారు. మంచినీటి సరఫరా, పారిశుధ్య పనులపై పట్టణవాసులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో శాస్త్రీరోడ్ నుంచి మార్కెట్ ప్రాంతంలోని అన్ని షాపులు తిరిగి పరిశీలించారు. శాస్త్రి బొమ్మ వద్ద చిరు వ్యాపారులు చేస్తున్న అమ్మకాలను సైతం పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలను ఆక్రమించి నిర్మాణాలను చేయడాన్ని చూసి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే డ్రైనేజీ మీద నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ స్వామి, శానిటేషన్ అధికారి లక్ష్మణ్‌రావు, ఏఈ రాజేశ్ పాల్గొన్నారు.

రామయ్యకు నిత్య కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, మే 7: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం సీతారాముల కల్యాణాన్ని అర్చకులు జరిపారు. అర్చకులు తెల్లవారుజామున స్వామికి సుప్రభాతం సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

సుజాతనగర్‌లో నామా రోడ్‌షో


మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు

కొత్తగూడెం సింగరేణి, మే 7 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సుజాతనగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. తెలంగాణను తీసుకొచ్చిన ఉద్యమనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జనాల్లో నిత్యం పోరాడుతూనే ఉంటారని, వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి ఓట్లు వేయాలని కోరారు. ఈ రోడ్ షోలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, వనమా రాఘవ, వెంకటరమణ, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కొత్తగూడెం కేవీకేలో స్వర్ణోత్సవాలు

మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

భద్రాద్రి కొత్తగూడెం, మే 7 (నమస్తే తెలంగాణ): కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేవీకేలు 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం స్వర్ణోత్సవాలు నిర్వహించారు. జిల్లా ఉద్యానశాఖ, సెరీకల్చర్ అధికారి సూర్యనారాయణ, హార్టికల్చర్ అధికారి శివ, శాస్త్రవేత్తలు పాల్గొని కేవీకే ప్రాముఖ్యతను వివరించారు. 50 ఏళ్లలో కేవీకే రైతులకు అందించిన సేవలను కొనియాడారు. 50 ఏళ్ల క్రితం 1974లో డాక్టర్ మోహన్‌సింగ్ మెహతా కమిటీ సిఫార్సుమేరకు దేశంలో మొట్టమొటది కేవీకేను పాండిచ్చేరిలో నెలకొల్పారని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 731 కేవీకేలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవీకేల ద్వారా నూతన సాగు పరిజ్ఞానం అందించి వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం ఇందులో భాగంగా రైతులకు అనేక శిక్షణ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సోదరులు, కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కొత్తగూడెం అర్బన్: మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, పినపాకలో రేగా కాంతారావు, ములకలపల్లిలో మెచ్చా నాగేశ్వరరావు, బూర్గంపహాడ్: కూలీలతో మాట్లాడుతున్న జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

కొత్తగూడెం అర్బన్, మే 7 : బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో 36 వార్డుల బూత్‌స్థాయి కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజల కోసం ఆస్తులు తాకట్టు పెట్టి ప్రజలకు సేవ చేశానని, ఈసారి ఎన్నికల్లో దీవించాలని అన్నారు. కార్యకర్తల ఎదుట వనమా కన్నీటి పర్యంతమై నాకు జరిగిన అన్యాయం నామాకు జరగవద్దని, కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్‌యాదవ్, టీబీజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు కృష్ణ, ఏరియా ఉపాధ్యక్షుడు కూసన వీరభద్రం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చర్ల: ఓటు అభ్యర్థిస్తున్న తూతిక ప్రకాశ్, దుమ్ముగూడెం: ఓట్లు అభ్యర్థిస్తున్న అన్నె సత్యనారాయణమూర్తి

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం: కవిత

టేకులపల్లి, మే 7: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. మంగళవారం మండలంలోని దాస్‌తండాలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాజీ ఎమ్మెల్యే హరిప్రియతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ దేవుడు పేరు చెప్పి ఓట్లు అడుగుతుందని, దేవుళ్ళపై ఒట్టు పెట్టి ఓట్లు అడిగేది కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేశారు.

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పలి:రేగా

పినపాక, మే 7: ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నదని, ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు అన్నారు. మంగళవారం మండలంలోని ఏడూళ్ళబయ్యారం అడ్డరోడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఓ పక్క ప్రజలను మోసం చేస్తుంటే.. బీజేపీ మరో పక్క బీఆర్ఎస్‌పై విషం చిమ్ముతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ చేతులేత్తేసిందన్నారు. నాయకులు, కార్యకర్తలు కవిత గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సమష్టిగా పనిచేస్తే విజయం ఖాయం: మెచ్చా

ములకలపల్లి, మే 7: నామా నాగేశ్వరరావు విజయానికి సమష్టిగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని జగన్నాధపురంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క నాయకుడు ఓటరు దగ్గరకు వెళ్లి నామా గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

అశ్వారావుపేట, మే 7: కేసీఆర్ ప్రభుత్వంలో మంచి జరిగినట్లు భావిస్తే బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు, రైతుల సంక్షేమం, అభివృద్ధి ఎజెండాగా కేసీఆర్ పాలన సాగిందన్నారు.

నామా గెలుపు.. అభివృద్ధికి మలుపు

చండ్రుగొండ, మే 7: నామా గెలుపు.. అభివృద్ధికి మలుపు కావాలని రావికంపాడు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భూపతి రమేశ్ అన్నారు. మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల హామీలను వి స్మరించిన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు.

చర్లలో బీఆర్ఎస్ ప్రచారం

చర్ల, మే 7: చర్ల మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుకోసం ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుడు తూతిక ప్రకాశ్ ప్రత్యేకంగా తయారు చేసుకున్న ద్విచక్రవాహనంపై ప్రచారం చేస్తున్నాడు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

బూర్గంపహాడ్, మే 7: కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. మంగళవారం మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం ముసలిమడుగు పంచాయతీలో డబుల్‌బెడ్‌రూం ఏరియా, ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఆమె ఓట్లు అభ్యర్థించారు.

దుమ్ముగూడెం మండలంలో ప్రచారం..

దుమ్ముగూడెం, మే 7: బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని సీతారాంపురం, కమలాపురం గ్రామాల్లో ఇంటింటికెళ్లి ఓటర్లను కలిసి కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి, మే 7 : ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కోరారు. మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలోని ఎస్ఆర్‌టీ ఏరియా రుద్రంపూర్, నాళ్ల ఏరియాలో మంగళవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ అబద్ధపు మాటను చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇప్పటికైనా ప్రజలు గ్రహించి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పాల్వంచలో..

పాల్వంచ, మే 7 : నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాల్వంచ బూత్ నంబర్ 81 బాపూజీనగర్‌లో బీఆర్ఎస్‌వీ జిల్లా విభాగం అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు, మే 7 : మండలంలోని మాచినేనిపేట గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిన హామీలను గుర్తుచేస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

కొత్తగూడెం పట్టణంలో..

కొత్తగూడెం అర్బన్, మే 7 : కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేశారు. కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలోత్ కవితను గెలిపిద్దాం..

ఇల్లెందు రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు

ఇల్లెందు రూరల్, మే 7: మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకురాలు మల్సూర్ కవిత అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో కవిత గెలుపు కోసం ఆమె ముమ్మర ప్రచారం చేశారు.

టేకులపల్లి: మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, అశ్వారావుపేట: యువజన నాయకులు, పాల్వంచ: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు, చుంచుపల్లి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుండు కలిష్మ**, W/o : **కనకరాజు**, **వయస్సు** : 29సం॥లు, వృత్తి : కూలీ, **నివాసం** : ఇ.నెం.5-2-34, LBS నగర్, ఇల్లందు గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిజిస్ట్రారు, ఇల్లందు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని, ఇల్లందు ఇల్లందు గ్రామ పరిధిలోని LBS నగర్ నందు గల ఇ.నెం. 5-2-34, సర్వే నెం. 609, **డాక్యుమెంట్ నెం. 1201/2021** లో గల స్థల విస్తీర్ణము : 75-00చ॥గ॥ నివేశన స్థలమునకు హద్దులు :**ఉత్తరం**: రాయలింగ్, **దక్షిణము**: భాస్కర్, **తూర్పు** : సిసి రోడ్డు, **పడమర** : ఖాళీ స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (I ADDL., Dist., Judge) AT HANMAKONDA

O.P.NO. 844 OF 2022

Between:-
Arkala Raju ...Petitioner
And
Sayyad Rabbani & others ...Respondents

NOTICE

To
1. Sayyad Rabbani, S/o Immam, aged major, Occu: Driver of the crime vehicle, R/o H.No.2-46, Penugadapa Village, Kothagudem Mandal, Bhadradri-Kothagudem Dist.,
2. Mohammad Jafar Pasha, S/o Sadiq Miya, aged major, Occu: Owner of the crime vehicle, R/o H.No.3-1-120, Hanuman Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.,
...Respondents

Please take notice that the above O.P., filed by the petitioner against you and others for grant of compensation and the said case is posted on 14-05-2024 for your appearance. Therefore, you are hereby ordered to appear before the said Court on the above said date at 10-30 A.M., either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

//By Order of the Court//
Sd/- **NAGAPURI LAXMAN BABU**
Advocate

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వసతి గృహాల్లో పనులు ముమ్మరం చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, మే 7: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో మరమ్మతు పనులను ముమ్మరం చేయాలని, మే 15 కల్లా 90 శాతం పనులు పూర్తి కావాలని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని స్పెషల్ ఆఫీసర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాలలు, వసతి గృహాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, ఏమైనా మరమ్మతులు ఉంటే త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ నెల 18న స్పెషల్ ఆఫీసర్లందరికి మౌలిక వసతుల కల్పన పనుల కార్యాచరణ పరిశీలించేందుకు రివ్యూ తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, ఎఫ్‌డీసీ అశోక్, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీఏ నరసింహారావు పాల్గొన్నారు.

అక్రమ రవాణాలను అరికట్టాలి: ఎస్పీ

చెక్‌పోస్టు వద్ద రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

కొత్తగూడెం క్రైం/అశ్వారావుపేట/దమ్మపేట, మే 7 : పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అక్రమంగా తరలించే మద్యం, నగదు, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు జిల్లాలో ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధి నిర్వహణలో అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో మొత్తం 12 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు, 4అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.1,19,50,531 నగదు, రూ.16,37,324 విలువ చేసే మద్యం సీసాలు, రూ.2,06,85,300 విలువ గల 828 కిలోల గంజాయి, రూ.11,22,000 విలువైన బంగారు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి మొత్తం రూ.3,53,95,155 నగదును స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. మంగళవారం పెనగడప, దమ్మపేట మండలం మండలపల్లి, అల్లిపల్లి, అశ్వారావుపేట చెక్‌పోస్టులను ఎస్పీ సందర్శించారు. ఎస్పీ వెంట పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం..

ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అశ్వారావుపేట, మే 7: ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు జూపల్లి రమేష్ అన్నారు. అతి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని పేరాయిగూడెం పంచాయతీలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఎక్కువ పథకాలు అమలవుతున్నాయని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మా రాంబాబు, ప్రమోద్, కానూరి మోహన్‌రావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, మిండా హరిబాబు, తగరం ముత్తయ్య, మేకా అమర్‌నాథ్, స్టాలిన్, నాగరాజు, సోమరాజు, కాంతారావు, రాంబాబు, వెంకటేశ్వరరావు, దివాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఈ రమేశ్

లక్ష్మీదేవిపల్లి, మే 7 : జిల్లాలో గత మూడ్రోజులుగా ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని కొత్తగూడెం ఎస్ఈ రమేశ్ సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయని యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటూ విద్యుత్ సరఫరాను పునరుద్దరించామని తెలిపారు. తడిసిన, నీటిలో తడుస్తున్న స్తంభాలను ముట్టుకోవద్దని, దుస్తులు ఆరవేసే దండెం తీగెలకు జియో వైర్లు తాకకుండా చూసుకోవాలన్నారు. జిల్లా విద్యుత్‌శాఖకు భారీ నష్టం వాటిల్లిందని దాదాపు 470 స్తంభాలు, 50 విద్యుత్ నియంత్రికలు నేలకొరిగాయని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు విద్యుత్ సరఫరాను పునరుద్దరించడానికి సిబ్బంది అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సర్కిల్ ఆఫీస్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 24 గంటల పర్యవేక్షణ ఉంటుందని, ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్నా 7901628365 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మతోన్మాద పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

అశ్వారావుపేట, మే 7: దేశంలో ప్రజల సమైక్య జీవనాన్ని విచ్ఛిన్నం చేసేలా పాలన చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని సీపీఐ ఎంఎల్-మాస్‌లైన్ (ప్రజా పంథా) పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, నాయకుడు కంగాల కల్లయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. విద్వేషం, విభజన, దోపిడీని బీజేపీ ప్రభుత్వం పెంచి పోషిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ కార్పొరేట్ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తూ ప్రజాధనాన్ని దోడి పెడుతుందని మండిపడ్డారు. వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, కంగాల భూలక్ష్మి, కుంజా అర్జున్, గోవిందరావు, గొంది లక్ష్మణరావు, గంగా, కొమరం చిన్న లక్ష్మి, సింగారమ్మ, సావిత్రి, వెంకట లక్ష్మి, వెంకటేష్, దుర్గారావు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

చండ్రుగొండ, మే 7: ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మంగళవారం చండ్రుగొండలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై మాచినేని రవి, అధికారులు, సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పాల్వంచ రూరల్, మే 7 : ఉపాధిహామీ పనుల్లో కూలీలు వ్యవసాయ పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాండురంగాపురం, పాండురంగాపురంతండా, ఇల్లెందులపాడు తండా పంచాయతీల్లో ఉపాధిహామీ పనులు, నర్సరీలను మంగళవారం పరిశీలించారు. పాండురంగాపురం తండాలో కాలువ మరమ్మతు పనులు, నర్సరీల్లో మొక్కల పెంపకం పనులను పరిశీలించారు.

శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం

ఇల్లెందు రూరల్, మే 7: శిశు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని డిప్యూటీ డెమో ఎండీ ఫయాజ్ మొయినుద్దీన్ అన్నారు. మంగళవారం ఆశాడే సందర్భంగా ఇల్లెందు యూఎస్‌డబ్ల్యూసీ, మండలం లోని కొమరారం పీహెచ్‌సీలను ఆయన సందర్శించారు. శిశు మరణాలు తగ్గించేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు.

బీజేపీని ఓడించాలి

లక్ష్మీదేవిపల్లి, మే 7: బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, జిల్లా నాయకుడు ఆజాద్ అన్నారు. మండలంలోని బంగారుచెలక గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

కరకగూడెం, మే 7: లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన కరకగూడెం, కొత్తగూడెం, అనంతారం, పద్మాపురం చొప్పాల, చిరుమళ్ల గ్రామాలను మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. పోలింగ్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఏడూళ్లబయ్యారం సీఐ కరుణాకరన్, ఎస్సై రాజేందర్‌తో చర్చించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ.. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

అమరుల ఆశయాలను కొనసాగిద